## 1.0 పాలసీ ప్రకటన

Kaiser Foundation Health Plans (KFHP) మరియు Kaiser Foundation Hospitals (KFH) నిస్సహాయులైన జనాభా కొరకు సంరక్షణకు ప్రాప్యతను సానుకూలం చేసే కార్యక్రమాలను అందించడానికి కట్టుబడి ఉన్నాయి. ఈ నిబద్ధతలో, బీమా చేయబడని మరియు తక్కువగా బీమా చేయబడిన అర్హులైన అల్పాదాయ వర్గాల రోగులకు, అత్యవసర మరియు వైద్యపరంగా అవసరమైన సంరక్షణను ప్రాప్యత చేసుకోవడంలో సేవల కొరకు చెల్లించు సమర్థత అనేది అడ్డంకిగా ఉన్నప్పుడు ఆర్థిక సహాయాన్ని అందజేయడం చేరి ఉంటుంది.

## 2.0 ఉద్దేశ్యము

ఈ పాలసీ, Medical Financial Assistance (MFA) కార్యక్రమం ద్వారా అత్యవసర మరియు వైద్యపరంగా అవసరమైన సేవల కొరకు అర్హత పొందుటకు మరియు ఆర్థిక సహాయాన్ని అందుకోవడానికి గల ఆవశ్యకతలను వివరిస్తుంది. ఈ ఆవశ్యకతలు యునైటెడ్ స్టేట్స్ అంతర్గత రెవిన్యూ నియమావళి యొక్క సెక్షన్ 501(r) మరియు అర్హతా సేవలు, ప్రాప్యతను పొందడమెలా, కార్యక్రమ అర్హతా ప్రాతిపదిక, MFA అవార్డుల నిర్మాణవ్యవస్థ, అవార్డుల మొత్తాలను పంపిణీ చేయుటకు ఆధారం, మరియు వైద్య బిల్లులను చెల్లించని సందర్భములో అనుమతించదగిన చర్యలను ప్రస్తావించుటకు వర్తించే రాష్ట్ర నిబంధనలతో సమ్మతి వహిస్తాయి.

## 3.0 ఆవశ్యకత

ఈ క్రింది ప్రతిపత్తి సంస్థలు మరియు వాటి అనుబంధ సంస్థలచే నియమించుకోబడిన ఉద్యోగులకు (సంఘటితంగా “KFHP/H” అని పేర్కొనబడుతుంది) ఈ పాలసీ వర్తిస్తుంది:

**3.1** Kaiser Foundation Health Plan, Inc. (KFHP);

**3.2** Kaiser Foundation Hospitals (KFH); మరియు

**3.3** KFHP/H అనుబంధ సంస్థలు.

**3.4** ఈ పాలసీ, Kaiser Foundation Hospitals మరియు *Kaiser Permanente ప్రాంతాలు, జతపరచిన పత్రాల కొరకు జోడింపులు 1-8* లో జాబితా చేయబడిన ఆసుపత్రి- అనుబంధిత వైద్యశాలలకు వర్తిస్తుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

## 4.0 నిర్వచనములు

*అనుబంధ పత్రం A – పదాల పదకోశమును చూడండి.*

## 5.0 నిబంధనలు

రోగి వయస్సు, వైకల్యము, లింగం, జాతి, మత అనుబంధం లేదా వలస స్థితి, లైంగిక ధోరణి, జన్మించిన దేశం మరియు రోగి ఆరోగ్య కవరేజీ కలిగియున్నారా అనేదానితో సంబంధం లేకుండా అర్హులైన రోగులు అత్యవసర మరియు వైద్యపరంగా అవసరమైన సంరక్షణను అందుకోవడంలో ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన అడ్డంకులను నిర్మూలించడానికై KFHP/H, పద్ధతి-ప్రకారం పరీక్షించబడిన MFA కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

### 5.1 MFA పాలసీ క్రింద అర్హత కలిగిన మరియు అర్హత పొందనట్టి సేవలు

**5.1.1 అర్హతా సేవలు.** కొన్ని రకాల (1) అత్యవసర సంరక్షణతో సహా వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలు; (2) ఔషధశాల సేవలు మరియు ఉత్పత్తులు; మరియు (3) Kaiser Permanente (KP) సదుపాయాలు (అనగా., ఆసుపత్రులు, ఆసుపత్రి-అనుబంధిత వైద్యశాలలు, వైద్య కేంద్రాలు, మరియు వైద్య కార్యాలయ భవనాలు), KFHP/H ఔట్ పేషెంట్, మెయిల్ ఆర్డర్ మరియు స్పెషాలిటీ ఫార్మసీలు, లేదా ఈ దిగువ వివరించబడిన KP ప్రదాతల వద్ద అందించబడే వైద్య సరఫరాలకు MFA ని వర్తింపజేయవచ్చు:

**5.1.1.1 వైద్యపరంగా అవసరమైన సేవలు.** ఒక వైద్య స్థితి యొక్క నివారణ, మదింపు, రోగనిర్ధారణ, లేదా చికిత్సకు అవసరమైనట్లుగా ఒక KP ప్రదాతచే ఆర్డరు చేయబడిన లేదా అందించబడిన సంరక్షణ, చికిత్స, లేదా సేవలు, అంతే కానీ ప్రధానంగా రోగి లేదా వైద్య సంరక్షణ ప్రదాత యొక్క సౌకర్యానికి కాదు.

**5.1.1.2 ప్రిస్క్రిప్షన్లు మరియు ఔషధశాల సరఫరాలు.** ఒక KFHP/H ఔషధశాల వద్ద సమర్పించబడి మరియు KP ప్రదాతలు మరియు ఒప్పందం చేసుకోబడిన ప్రదాతలు, KP-యేతర అత్యవసర విభాగము మరియు

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

అత్యవసర సంరక్షణ ప్రదాతలు, దంత వైద్యరంగంలో ఔషధాల వైద్యులు (DMD) మరియు దంతచికిత్స చేసే వైద్యుల (DDS) చే వ్రాయబడిన ప్రిస్క్రిప్షన్లు.

**5.1.1.2.1 జనరిక్ ఔషధాలు.** సాధ్యమైన చోటల్లా జనరిక్ ఔషధాల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**5.1.1.2.2 బ్రాండ్ ఔషధాలు.** ఒక KP ప్రదాతచే సూచించబడిన బ్రాండ్ పేరు మందులు ఈ విధంగా ఉంటే అర్హత పొంది ఉంటాయి:

**5.1.1.2.2.1** "వ్రాయబడిన విధంగా పంపిణీ చేయండి" (DAW) అని ప్రిస్క్రిప్షన్ పై వ్రాయబడి ఉండటం, లేదా

**5.1.1.2.2.2** జనరిక్ తో సరిసమానమైనది ఏదీ అందుబాటులో లేకుండటం.

**5.1.1.2.3 కౌంటర్ వద్ద అడిగి తీసుకునే మందులు మరియు ఔషధశాల సరఫరాలు.** ఈ క్రింది పరిస్థితిలో ఈ ఉత్పత్తులు అర్హమైనవిగా ఉంటాయి:

**5.1.1.2.3.1** ఒక KP ప్రదాత ప్రిస్క్రిప్షన్ లేదా ఆర్డరును వ్రాసి ఉండటం;

**5.1.1.2.3.2** వస్తువు ఒక KP ఔషధశాల నుండి పంపిణీ అయి ఉండటం; మరియు

**5.1.1.2.3.3** ఆ వస్తువు క్రమం తప్పకుండా KP ఔషధశాలలో లభించడం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.1.2.4 Medicare లబ్ధిదారులు.** ఔషధశాల మాఫీ రూపములో Medicare భాగం D క్రింద కవర్ చేయబడే ప్రిస్క్రిప్షన్ మందుల కోసం Medicare లబ్ధిదారులకు వర్తింపు చేయబడుతుంది.

**5.1.1.2.5 దంతసంబంధిత ఔషధాలు.** మందులు గనక దంతచికిత్స సేవల చికిత్స కోసం వైద్యపరంగా అవసరమైనచో ఒక DMD లేదా DDS చే సూచించబడిన ఔట్‌పేషెంట్ మందులు అంగీకరించబడతాయి.

**5.1.1.3 మన్నిక గల వైద్య పరికర సామాగ్రి (DME).** KP సదుపాయాల నుండి క్రమం తప్పకుండా అందుబాటులో ఉండే, మరియు వైద్య అవసర ప్రాతిపదికను నెరవేర్చే ఒక రోగికి KFHP/H చే సరఫరా చేయబడే పరికర సామాగ్రికి వర్తించే DME పరిమితమై ఉంటుంది. DME మార్గదర్శకాలకు అనుగుణంగా ఒక KP ప్రదాతచే DME ఆర్డరు చేయబడాలి.

**5.1.1.4 Medicaid నిరాకరించబడిన సేవలు.** వైద్యపరమైన సేవలు, ప్రిస్క్రిప్షన్లు, ఔషధశాల సరఫరాలు, మరియు రాష్ట్ర Medicaid కార్యక్రమముచే కవర్ చేయబడని, ఐతే వైద్యపరంగా అవసరమైనవిగా నిర్ధారించబడిన మరియు ఒక KP ప్రదాతచే ఆర్డరు చేయబడిన DME (ఉదా., నవజాత శిశువు సున్తీ, హెర్నియా సేవలు, ఔషధసంబంధిత సమ్మేళనాలు, లక్షణాలకు చికిత్స చేసే మందులు, మొ).

**5.1.1.5 ఆరోగ్య విద్యా తరగతులు.** రోగి యొక్క సంరక్షణ ప్రణాళికలో భాగంగా ఒక KP ప్రదాతచే సిఫార్సు చేయబడి, షెడ్యూలు చేయబడి మరియు ఒక KP చే అందించబడే అందుబాటులోని తరగతులు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.1.6 ప్రత్యేకిత ప్రాతిపదికన లభించే సేవలు.** కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో, ఈ దిగువ వివరించబడిన అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదికను నెరవేర్చే ఒక ఆసుపత్రి నుండి ఇన్-పేషెంట్ డిశ్చార్జిని సానుకూలపరచడానికి అవసరమైన ఎంపిక చేయబడిన సేవలు మరియు సరఫరాలకు MFA ని వర్తింపజేయవచ్చు, సెక్షన్ 5.6.2 ని చూడండి. ఒకవేళ రోగి గనక ప్రాతిపదికను నెరవేర్చితే, కవర్ చేయబడే సేవలలో నైపుణ్యమైన నర్సింగ్, మధ్యంతర సంరక్షణ మరియు ఒక KP-యేతర సదుపాయములో అందించబడే నిర్బంధిత సేవలు చేరి ఉండవచ్చు. సరఫరాలలో, ఈ దిగువ వివరించబడినట్లుగా DME ప్రిస్క్రైబ్ చేసిన లేదా ఒక KP ప్రదాతచే ఆర్డరు చేయబడి మరియు ఒప్పందం చేసుకోబడిన/విక్రేతచే సరఫరా చేయబడేవి చేరి ఉండవచ్చు.

**5.1.1.6.1 నైపుణ్యముతో కూడిన నర్సింగ్ సేవలు, మధ్యంతర సంరక్షణ మరియు కస్టోడియల్ సేవలు.** ఒక ఆసుపత్రి నుండి ఇన్-పేషెంట్ డిశ్చార్జిని సానుకూలం చేయడానికి గాను, సూచించబడిన వైద్య అవసరముతో ఉన్న రోగికి, ఒప్పందం చేసుకోబడిన ఒక KP సదుపాయముచే అందించబడే సేవలు.

**5.1.1.6.2 మన్నిక గల వైద్య పరికర సామాగ్రి (DME).** DME మార్గదర్శకాలను అనుసరించి ఒక KP ప్రదాతచే ఆర్డరు చేయబడి మరియు KFHP/H DME డిపార్ట్‌మెంటుచే ఒప్పందం చేసుకోబడిన విక్రేతచే సరఫరా చేయబడిన వెండర్-సరఫరా DME.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.2 అర్హత పొందని సేవలు.** MFA వీటికి వర్తించకపోవచ్చు:

**5.1.2.1 ఒక KP ప్రదాతచే అత్యవసరమైనవిగా లేదా వైద్యపరంగా అవసరమైనవిగా పరిగణించబడని సేవలు.** ఈ క్రిందిది, అత్యవసరమైనవి లేదా వైద్యపరంగా అవసరమైనవి కాని సేవల యొక్క ఉదాహరణలతో కూడిన అసంపూర్తి జాబితా:

**5.1.2.1.1** ప్రాథమికంగా ఒక రోగి యొక్క చూపరితనమును మెరుగుపరచే ఉద్దేశ్యము కొరకు చేసే చర్మసంబంధిత సేవలతో సహా సౌందర్య శస్త్రచికిత్స లేదా సేవలు.

**5.1.2.1.2** రోగనిర్ధారణలతో సహా సంతానలేమి చికిత్సలు మరియు సంబంధిత సేవలు.

**5.1.2.1.3** రిటైల్ మెడికల్ సరఫరాలు.

**5.1.2.1.4** ఆక్యుపంక్చర్, చిరోప్రాక్టిక్, మరియు మర్దన సేవలతో సహా ప్రత్యామ్నాయ చికిత్సలు.

**5.1.2.1.5** లైంగిక పనితీరు బాగా లేకపోవడానికి చికిత్సకై వాడే ఇంజెక్షన్లు మరియు పరికరాలు.

**5.1.2.1.6** సరోగసీ (అద్దె గర్భం) సేవలు.

**5.1.2.1.7** తృతీయపక్ష నష్టబాధ్యత, వ్యక్తిగత బీమా రక్షణ, లేదా కార్మికుల నష్టపరిహార కేసులకు సంబంధించిన సేవలు.

**5.1.2.1.8** **KP-యేతర ఆరోగ్య బీమాతో ఉన్న రోగుల కొరకు సేవలు.** ఉద్భవించని లేదా అత్యవసరం కాని సేవలు మరియు ప్రాధాన్యతా KP-యేతర ప్రదాతలు మరియు రోగులు ఔషధశాలల నిర్దిష్ట నెట్ వర్క్ ను ఉపయోగించుకోవాల్సిన అవసరమున్న రోగి యొక్క KP యేతర కవరేజీ క్రింద వర్తింపు చేయబడే ఔట్ పేషెంట్ ఔషధశాల సరఫరాలు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.2.2 అత్యవసరమైనవిగా లేదా వైద్యపరంగా అవసరమైనవిగా పరిగణించబడని ప్రిస్క్రిప్షన్లు మరియు ఔషధశాల సరఫరాలు.** అత్యవసరమైనవిగా లేదా వైద్యపరంగా అవసరమైనవిగా పరిగణించబడని ప్రిస్క్రిప్షన్లు మరియు ఔషధశాల సరఫరాలలో ఇవి చేరి ఉంటాయి, ఐతే వీటికే పరిమితం కానివి:

**5.1.2.2.1** ఔషధశాల మరియు చికిత్సాత్మక కమిటీచే ఆమోదించబడని మందులు.

**5.1.2.2.2** కౌంటర్ వద్ద అడిగి తీసుకునే మందులు మరియు ఒక KP ప్రదాతచే సూచించబడని లేదా ఆర్డర్ చేయబడని సరఫరాలు.

**5.1.2.2.3** కౌంటర్ వద్ద అడిగి తీసుకునే మందులు మరియు ఒక KP ఔషధశాలలో మామూలుగా లభించని సరఫరాలు మరియు ప్రత్యేకంగా ఆర్డరు చేయాల్సినవి.

**5.1.2.2.4** తృతీయపక్ష నష్టబాధ్యత, వ్యక్తిగత బీమా రక్షణ, లేదా కార్మికుల నష్టపరిహార కేసులకు సంబంధించిన ప్రిస్క్రిప్షన్లు.

**5.1.2.2.5** ప్రత్యేకించి మినహాయించబడిన మందులు (ఉదా., సంతాన సాఫల్య, సౌందర్యపోషణ, లైంగికవిధుల లేమి).

**5.1.2.3 Low Income Subsidy (LIS) కార్యక్రమానికి అర్హులుగా లేదా అందులో Medicare భాగం D నమోదు చేసుకోబడిన వారి కొరకు ప్రిస్క్రిప్షన్లు.** Centers for Medicare & Medicaid Services (CMS) మార్గదర్శకాలను అనుసరించి LIS కార్యక్రమంలో అర్హులైనా లేదా నమోదు చేసుకుని, Medicare Advantage భాగం D యందు నమోదు చేసుకున్న వారి కోసం ప్రిస్క్రిప్షన్ మందుల కొరకు మిగిలియున్న వ్యయం వాటా.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.2.4 KP సదుపాయాల బయట అందించబడే సేవలు.** KP సదుపాయాల వద్ద, లేదా KP ప్రదాతలచే అందించబడే సేవలకు మాత్రమే MFA పాలసీ వర్తిస్తుంది.

**5.1.2.4.1** ఒక KP ప్రదాత నుండి రెఫరల్ చేసిన మీదట సైతమూ, ఇతర సేవలు అన్నియునూ MFA కొరకు అనర్హమైనవిగా ఉంటాయి.

**5.1.2.4.2** పై సెక్షన్ 5.1.1.6 ని అనుసరించి ఒక మినహాయింపుగా గుర్తించబడి ఉంటే తప్ప, KP-యేతర వైద్య కార్యాలయాలు, అత్యవసర సంరక్షణ సదుపాయాలు మరియు అత్యవసర విభాగాలు, అదే విధంగా KP-యేతర గృహ ఆరోగ్యం, హాస్పిస్, కోలుకునే సంరక్షణ, మరియు నిర్బంధ సంరక్షణ సేవల వద్ద అందించబడే సేవలు మినహాయించబడ్డాయి.

**5.1.2.5 మన్నిక గల వైద్య పరికర సామాగ్రి (DME).** పైన సెక్షన్ 5.1.1.6 ని అనుసరించి ఒక మినహాయింపుగా గుర్తించబడి ఉంటే తప్ప, అది ఒక KP ప్రదాతచే ఆర్డరు చేయబడి ఉందా అనేదానితో సంబంధం లేకుండా ఒప్పందం చేసుకోబడిన విక్రేతచే సరఫరా చేయబడిన DME మినహాయించబడుతుంది.

**5.1.2.6 తరలింపు సేవలు మరియు ప్రయాణ ఖర్చులు.** ఉద్భవించిన లేదా ఉద్భవించని తరలింపు లేదా ప్రయాణ సంబంధిత (అనగా లాడ్జింగ్ మరియు భోజనం) ఖర్చులను చెల్లించడానికి MFA కార్యక్రమము రోగులకు సహాయపడదు.

**5.1.2.7 హెల్త్ ప్లాన్ ప్రీమియములు.** ఆరోగ్య సంరక్షణ కవరేజీ (అనగా., బకాయిలు లేదా ప్రీమియములు) ఖర్చులను చెల్లించడానికి MFA కార్యక్రమము రోగులకు సహాయపడదు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.1.3** ప్రాంతానికి నిర్దిష్టమైన అర్హమైన మరియు అనర్హమైన సేవలు మరియు ఉత్పత్తులకు సంబంధించిన అదనపు సమాచారము సంబంధిత అనుబంధపత్రములో పొందుపరచబడి ఉంది. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

**5.2** **ప్రదాతలు.** MFA పాలసీ ఎవరికైతే వర్తిస్తుందో ఆ వైద్య సంరక్షణ సేవా ప్రదాతలచే అందజేయబడే అర్హతా సేవలకు మాత్రమే MFA వర్తింపు చేయబడుతుంది. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

**5.3** **కార్యక్రమ సమాచార వనరులు మరియు MFA కొరకు దరఖాస్తు చేసుకోవడమెలా.** MFA కార్యక్రమం మరియు ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనేదాని గురించి అదనపు సమాచారము సంబంధిత అనుబంధ పత్రంలో క్రోడీకరించబడి ఉంది. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

**5.3.1** **కార్యక్రమ సమాచార వనరులు.** MFA పాలసీ యొక్క కాపీలు, దరఖాస్తు ఫారములు, సూచనలు, మరియు సాదా భాషా సారాంశాలు (అనగా., పాలసీ సారాంశాలు లేదా కార్యక్రమ బ్రోచర్లు) ప్రజలకు ఎటువంటి ఛార్జీ లేకుండా KFHP/H యొక్క వెబ్‌సైట్, ఇమెయిల్ ద్వారా, వ్యక్తిగతంగా లేదా యుఎస్ పోస్టల్ మెయిల్ ద్వారా అందుబాటులో ఉంటాయి.

**5.3.2** **MFA కొరకు దరఖాస్తు చేసుకోవడం.** పైన వివరించబడిన అర్హతా సేవల కొరకై MFA కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఒక రోగి KP సేవల కొరకు బకాయీ పడిన నిల్వ ఉన్న బిల్లు కారణంగా ఒక తక్షణ అవసరమును, KP తో షెడ్యూల్ చేయబడిన ఒక అపాయింట్‌మెంట్, లేదా ఒక KP ప్రదాతచే ఆర్డర్ చేయబడిన ఔషధశాల ప్రిస్క్రిప్షన్ ని ప్రదర్శించి చూపాల్సి ఉంటుంది. ఒక రోగి ఆన్‌లైన్, ముఖతః, టెలిఫోన్ ద్వారా లేదా పేపర్ దరఖాస్తుతో సహా అనేక విధాలుగా MFA కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.3.2.1 KP MFA కార్యక్రమం.** KP నుండి సేవలను అందుకుంటున్న రోగులు వారి KP సర్వీస్ ఏరియాలో MFA కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**5.3.2.2 రోగులను ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యక్రమ అర్హత కొరకు స్క్రీనింగ్ చేయుట.** సమగ్రమైన వ్యక్తిగత ఆరోగ్యం మరియు రోగి ఆస్తుల పరిరక్షణ కొరకు ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రాప్యత చేసుకునేలా చూసుకోవడానికై ఆరోగ్య బీమా కవరేజీని పొందడానికి వ్యక్తులు అందరినీ KFHP/H ప్రోత్సహిస్తుంది. Medicaid తో సహా అందుబాటులో ఉన్న సహాయతా కార్యక్రమాలను గుర్తించి మరియు దరఖాస్తు చేసుకోవడంలో బీమా చేయించుకోని రోగులు లేదా వారి హామీదారులకు KFHP/H సహాయపడుతుంది. Medicaid లేదా ఆరోగ్య ప్రయోజన మార్పిడిపై అందుబాటులో ఉన్న కవరేజీ కొరకు అర్హులుగా భావించబడే ఒక రోగి ఈ కార్యక్రమాల కొరకు దరఖాస్తు చేసుకోవలసిరావచ్చు. Medicaid ఆదాయ అర్హతా పారామితులను దాటిపోయే ఆర్థిక పరిస్థితితో ఉన్న రోగులు Medicaid కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

**5.4 MFA కొరకు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సమాచారము.** MFA కార్యక్రమం కోసం అర్హత, అదే విధంగా Medicaid మరియు ఆరోగ్య ప్రయోజన మార్పిడిపై అందుబాటులో ఉన్న రాయితీతో కూడిన కవరేజీ కొరకు అర్హతను నిర్ధారించడానికి గాను ఒక రోగి యొక్క ఆర్థిక స్థితిని సరిచూసుకోవడానికై సంపూర్ణ వ్యక్తిగత, ఆర్థిక మరియు ఇతర సమాచారము అవసరమై ఉంటుంది. ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి సమయంలోనూ రోగి యొక్క ఆర్థిక స్థితి వెరిఫై చేయబడుతుంది.

**5.4.1 ఆర్థికపరమైన సమాచారమును అందజేయడం.** రోగులు తమ MFA దరఖాస్తుతో తమ ఇంటిసభ్యుల పరిమాణం మరియు ఇంటి ఆదాయ సమాచారమును చేర్చవలసి ఉంటుంది, అయినప్పటికీ, నిర్దిష్టంగా KP చే కోరబడి ఉంటే తప్ప, ఆర్థిక స్థితిని వెరిఫై చేయడానికి వీలు కల్పించడానికై ఆర్థికపరమైన డాక్యుమెంటేషన్ సమర్పించడమనేది ఐచ్ఛికమై ఉంటుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

5.4.1.1 **ఆర్థికపరమైన డాక్యుమెంటేషన్ లేకుండానే ఆర్థిక స్థితిని వెరిఫై చేయుట.** ఒకవేళ ఆర్థికపరమైన డాక్యుమెంటేషన్ గనక MFA దరఖాస్తులో చేర్చకపోయి ఉంటే, బాహ్య సమాచార వనరులను ఉపయోగించి రోగి యొక్క ఆర్థిక స్థితి సరిచూసుకోబడుతుంది. ఒకవేళ బాహ్య సమాచార వనరులను ఉపయోగించి రోగి యొక్క ఆర్థిక స్థితిని సరిచూసుకోజాలని పక్షములో, వారి ఆర్థికస్థితిని సరిచూడడానికి వీలు కల్పించడానికై MFA కార్యక్రమ దరఖాస్తులో వివరించబడినట్లుగా ఆర్థికపరమైన డాక్యుమెంటేషన్ సమర్పించాల్సిందిగా రోగిని అడగవచ్చు.

5.4.1.2 **ఆర్థిక డాక్యుమెంటేషన్‌తో ఆర్థిక స్థితిని ధృవీకరించడం.** ఒకవేళ ఆర్థికపరమైన సమాచారం గనక MFA దరఖాస్తులో పొందుపరచబడి ఉంటే, ఇవ్వబడిన సమాచారం ఆధారంగా అర్హత కల్పించబడుతుంది.

5.4.2 **సంపూర్ణ సమాచారమును అందజేయుట.** కోరబడిన వ్యక్తిగత, ఆర్థిక సంబంధిత, మరియు ఇతర సమాచారము అంతా అందగానే MFA కార్యక్రమ అర్హత నిర్ధారించబడుతుంది.

5.4.3 **అసంపూర్ణ సమాచారము.** ఒకవేళ అందుకోబడిన ఆవశ్యక సమాచారము అసంపూర్ణంగా ఉంటే, రోగికి వ్యక్తిగతంగా, మెయిల్ ద్వారా, లేదా టెలిఫోన్ ద్వారా తెలియజేయబడుతుంది. తప్పి ఉన్న సమాచారమును రోగి, నోటీసు మెయిల్ చేయబడిన తేదీ, ముఖతః సంభాషణ జరిగిన లేదా టెలిఫోన్ సంభాషణ జరిగిన తేదీ నుండి 30 రోజుల లోపున ఎప్పుడైనా సమర్పించవచ్చు. అసంపూర్ణ సమాచారము కారణంగా MFA నిరాకరించబడవచ్చు.

5.4.4 **కోరిన సమాచారము అందుబాటులో లేదు.** కార్యక్రమ దరఖాస్తులో వివరించబడినట్లుగా కోరబడిన సమాచారం లేని రోగి, అర్హతను చూపడానికి అందుబాటులో ఉండే ఇతర డాక్యుమెంటేషన్ గురించి చర్చించడానికి KFHP/H వారిని సంప్రదించవచ్చు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.4.5 ఆర్థికపరమైన సమాచారము ఏదీ అందుబాటులో లేదు.** ఈ క్రింది పరిస్థితిలో రోగి కనీస ప్రాథమిక ఆర్థిక సమాచారమును (అనగా., ఆదాయం, ఏదైనా ఉంటే, మరియు మూలం) అందించి మరియు దాని చెల్లుబాటును ధృవీకరణ చేయించాల్సి ఉంటుంది: (1) బాహ్య డేటా వనరులను ఉపయోగించి వారి ఆర్థిక స్థితిని ధృవీకరించకపోవడం; (2) అభ్యర్థించిన ఆర్థిక సమాచారము అందుబాటులో లేకపోవడం; మరియు (3) అర్హతను చూపే ఇతర డాక్యుమెంటేషన్ ఏదీ లేకపోవడం. ఈ క్రింది వాటిలో ఏదైనా వర్తిస్తే రోగి నుండి ప్రాథమిక ఆర్థిక సమాచారము మరియు ధృవీకరణ అవసరమై ఉంటుంది:

**5.4.5.1** రోగికి ఇల్లు లేకుండటం లేదా ఇల్లు లేనివారి కొరకు వైద్యశాల నుండి సంరక్షణను స్వీకరిస్తూ ఉండటం.

**5.4.5.2** రోగికి ఎటువంటి ఆదాయం లేకుండటం, తమ యజమాని నుండి యధావిధిగా జీతం అందకపోవడం (స్వయం-ఉపాధితో జీవిస్తున్న వ్యక్తులు మినహాయించి), ద్రవ్యరూప కానుకలు అందకపోవడం, లేదా మునుపటి పన్ను సంవత్సరంలో ఒక సమాఖ్య లేదా రాష్ట్ర ఆదాయపు పన్ను రిటర్నును దాఖలు చేయాల్సిన అవసరం ఉండకపోవడం.

**5.4.5.3** బాగా సుపరిచితమైన జాతీయ లేదా ప్రాంతీయ విపత్తుచే లేదా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిచే రోగి ప్రభావితమై ఉన్నప్పుడు (ఈ దిగువ సెక్షన్ 5.11 చూడండి).

**5.4.6 రోగి సహకారము.** కోరిన సమాచారము అంతటినీ అందించడానికి రోగి సహేతుకమైన ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. ఒకవేళ కోరిన సమాచారము అంతటినీ అందించకపోతే, అర్హతను నిర్ధారించే సమయములో సందర్భ పరిస్థితులను పరిగణించవచ్చు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.5 ఊహాత్మకమైన అర్హతా నిర్ధారణ.** రోగికి బకాయి పడియున్న నిల్వ ఉండటం, KP చేరువ ప్రయత్నాలకు స్పందించకుండా ఉండటం మరియు దరఖాస్తు చేసుకోకుండా ఉన్నా అందుబాటులోని ఇతర సమాచారము ఆర్థిక ఇబ్బందిని గణనీయంగా తేటతెల్లం చేసిన సందర్భాలలో సంపూర్ణంగా పూర్తి చేయబడిన దరఖాస్తు లేనప్పుడు ఆర్థిక సహాయము ఆమోదించబడవచ్చు. అర్హులుగా నిర్ధారించబడినట్లయితే, రోగి తన వ్యక్తిగత, ఆర్థిక లేదా ఆర్థిక స్థితిని సరిచూసుకోవడానికి ఇతర సమాచారమును అందించాల్సిన అవసరం ఉండదు మరియు స్వయంచాలకంగా MFA అవార్డు కేటాయించబడుతుంది. ఊహాత్మక అర్హతా నిర్ధారణ కొరకు కారణం మరియు సమర్థనీయ సమాచారము రోగి యొక్క ఖాతాలో వ్రాయబడుతుంది మరియు అదనపు రోగి గమనికలు కూడా చేర్చబడవచ్చు. ఒకవేళ రోగి గనక ముందస్తుగా అర్హత పొంది ఉంటే లేదా ఆర్థిక ఇబ్బందుల యొక్క సూచికలు ఉన్నట్లయితే, ఆ రోగి అర్హులుగా భావించబడతారు మరియు డాక్యుమెంట్ ఆవశ్యకతలు మాఫీ చేయబడతాయి.

**5.5.1 ముందస్తుగా అర్హత పొందడం.** ఈ దిగువ కనబరచిన ప్రభుత్వ మరియు ప్రైవేటు సహాయతా కార్యక్రమాల కొరకు సంభావ్యతగా అర్హత పొందడానికి గాను ఒక రోగి నమోదు చేసుకోబడినట్లుగా నిరూపణ ఉన్న లేదా ఆర్థిక స్క్రీనింగ్ ప్రక్రియచే నిర్ధారించబడిన సందర్భాలు MFA కార్యక్రమం కోసం అర్హమైనవిగా (అనగా., ముందస్తు అర్హత పొందినవిగా) భావించబడతాయి. ఒకవేళ రోగి గనక ఈ క్రింది ప్రాతిపదికలో దేనినైనా నెరవేర్చితే, ఆ రోగి ముందస్తుగా అర్హత పొందినట్లుగా పరిగణించబడుతుంది:

**5.5.1.1** రోగులు ఈ క్రింది వాటి ద్వారా పంపించబడి మరియు ముందస్తుగా ఒక కమ్యూనిటీ MFA (CMFA) కార్యక్రమంలో నమోదు అయి ఉంటే: (1) సమాఖ్య, రాష్ట్ర, లేదా స్థానిక ప్రభుత్వము, (2) భాగస్వామ్యం వహిస్తున్న ఒక కమ్యూనిటీ-ఆధారిత సంస్థ, లేదా (3) KFHP/H ప్రాయోజితమైన కమ్యూనిటీ ఆరోగ్య కార్యక్రమం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.5.1.2** అల్పాదాయ వర్గాల రోగుల కొరకు మరియు హోదా కల KFHP/H సిబ్బందిచే ముందస్తుగా అర్హత పొందిన రోగుల కొరకు సంరక్షణ ప్రాప్యతకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన ఒక KP కమ్యూనిటీ కార్యక్రమంలో నమోదు అయి ఉంటే.

**5.5.1.3** ఒక విశ్వసనీయమైన పద్ధతిలో-పరీక్షించబడిన ఆరోగ్య కవరేజీ కార్యక్రమంలో నమోదు చేసుకోబడ్డారా లేదా అర్హులుగా ఉంటారని ఊహిస్తున్నారా (ఉదా., Medicaid, Medicare Low Income Subsidy కార్యక్రమం, ఆరోగ్య ప్రయోజన మార్పిడిపై లభించే రాయితీ ఇవ్వబడిన కవరేజీ.)

**5.5.1.4** ఒక విశ్వసనీయమైన పద్ధతిలో-పరీక్షించబడిన ప్రజా సహాయతా కార్యక్రమంలో నమోదు చేయబడినవారు (అనగా., మహిళలు, శిశువులు మరియు పిల్లల కార్యక్రమాలు, అనుబంధ పోషకాహారము మరియు సహాయతా కార్యక్రమాలు, అల్పాదాయ గృహాల ఎనర్జీ సహాయతా కార్యక్రమాలు, ఉచిత లేదా ఖరీదు తగ్గించిన భోజన కార్యక్రమాలు).

**5.5.1.5** అల్పాదాయము లేదా రాయితీ పొందిన గృహాలలో నివసిస్తున్నవారు.

**5.5.1.6** గడచిన 30 రోజుల లోపున ప్రారంభమైన ఒక మునుపటి MFA అవార్డు మంజూరు చేయబడినవారు.

**5.5.2 ఆర్థిక ఇబ్బందుల యొక్క సూచికలు.** ఒక KP సదుపాయములో సంరక్షణను అందుకున్న మరియు ఆర్థిక ఇబ్బందుల సూచికలను (అనగా, గత బకాయీ నిల్వలు కలిగియుండటం లేదా చెల్లించడానికి అశక్తులై ఉండటం) కలిగి ఉన్న ఒక రోగి, బాహ్య డేటా వనరులను ఉపయోగించి కార్యక్రమ అర్హత మరియు ఆర్థిక ఇబ్బంది కొరకు KP చే స్క్రీన్ చేయబడవచ్చు. ఒకవేళ అర్హులు అయితే, అర్హత కలిగిన బకాయీ నిల్వ మొత్తాల కొరకు మాత్రమే రోగి MFA ప్రదానమును అందుకుంటారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.5.2.1 KP చే అర్హతా నిర్ధారణ.** రోగి యొక్క బకాయి నిల్వ మొత్తాలను ఒక ఋణ సేకరణ ఏజెన్సీతో ఉంచడానికి ముందు కార్యక్రమ అర్హత కొరకు KP రోగులను స్క్రీన్ చేయవచ్చు.

**5.5.2.1.1 బకాయి పడి ఉన్న స్వీయ-చెల్లింపు నిల్వ మొత్తాలు.** పద్ధతిగా-పరీక్షించే ప్రాతిపదిక ఆధారంగా కార్యక్రమ అర్హత కొరకు ఒక ఋణ సేకరణ ఏజెన్సీతో ఉంచడానికి గుర్తించబడిన రోగులను KP స్క్రీన్ చేస్తుంది. దిగువ సెక్షన్ 5.6.1 చూడండి.

**5.5.2.1.2 ఆర్థిక ఇబ్బందుల యొక్క సూచికలు.** బకాయి పడి ఉన్న నిల్వ మొత్తాలతో కొందరు రోగుల కొరకు అర్హతను నిర్ధారించడానికి ఆర్థికపరమైన సమాచారము అందుబాటులో ఉండకపోవచ్చు, అయితే KP కి తెలిసేలా చేయబడిన ఆర్థిక ఇబ్బందుల యొక్క ఇతర సూచికలు అల్పాదాయ నిర్ధారణకు దారి తీయవచ్చు. అర్హత కల బకాయి పడి ఉన్న నిల్వ మొత్తాలు MFA కార్యక్రమానికి వర్తింపజేయబడతాయి మరియు తదుపరి సేకరణ చర్యలకు లోబడి ఉండవు. ఆర్థిక ఇబ్బందుల యొక్క సూచికలలో ఇవి ఉండవచ్చు, ఐతే వీటికే పరిమితం కాదు:

**5.5.2.1.2.1** రోగి ప్రాయోజిత సభ్యత్వం, సామాజిక భద్రతా సంఖ్య, పన్ను రికార్డులు లేదా చెల్లుబాటయ్యే బిల్లింగ్ చిరునామాలు లేని ఒక యుఎస్-యేతర పౌరుడు అయి ఉండటం; తమ

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

ఖాతా గురించి KP కి తెలియజేయకుండా ఉండటం; రోగికి తాను జన్మించిన దేశములో ఆర్థిక లేదా ఆస్తి వనరులు లేనట్లుగా సహేతుకమైన సేకరణ ప్రయత్నాలు చూపించడం.

**5.5.2.1.2.2** ఇంతకు ముందు అందించబడిన KP సేవల కొరకు రోగి బకాయి నిల్వమొత్తాలను కలిగి ఉండటం మరియు పొడిగింపు కాల వ్యవధికి గాను ఇప్పటికీ జైలులో బంధించబడి ఉండటం; పెళ్ళి కాకుండటం; ఆదాయం యొక్క సూచికలు ఏవీ లేకుండటం; మరియు రోగిని KP సంప్రదించగలిగి ఉండటం.

**5.5.2.1.2.3** ఎటువంటి స్థిరాస్థి/ఆస్తులు లేదా ఋణాల కొరకు బాధ్యత వహించే బంధువు లేకుండా రోగి మరణించడం.

**5.5.2.1.2.4** రోగి మరణించడం, మరియు ఆస్తి లేదా స్థిరాస్థి దివాలా తీసినట్లు చూపించడం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.6** **కార్యక్రమ అర్హతా ప్రాతిపదిక.** ప్రాంత నిర్దిష్ట అనుబంధ పత్రములోని సెక్షన్ V లో క్రోడీకరణ చేయబడినట్లుగా, పద్ధతిచే పరీక్షించబడిన ఆధారంగా, లేదా అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదికన MFA కొరకు దరఖాస్తు చేస్తున్న రోగి ఆర్థిక సహాయం కొరకు అర్హత పొందవచ్చు. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

**5.6.1** **పద్ధతి-ప్రకారం పరీక్షించబడిన ప్రాతిపదిక.** పద్ధతి ప్రకారం-పరీక్షించబడిన ప్రాతిపదికను నెరవేర్చగలుగుతారా అని నిర్ధారించడానికి రోగి మదింపు చేయబడతారు.

**5.6.1.1** **ఆదాయపు స్థాయిని బట్టి అర్హత.** సమాఖ్య పేదరిక మార్గదర్శకాల (FPG) ఒక శాతముగా KFHP/H యొక్క పద్ధతి-పరీక్ష ప్రాతిపదిక కంటే తక్కువ లేదా తత్సమాన స్థూల గృహాదాయమును కలిగి ఉన్న ఒక రోగి ఆర్థిక సహాయానికి అర్హులు అవుతారు. పద్ధతి-ప్రకారం పరీక్షలో ఆస్తులు పరిగణించబడలేదు.

**5.6.1.2** **ఇంటి ఆదాయము.** ఆదాయ ఆవశ్యకతలు గృహం లోని సభ్యులకు వర్తిస్తాయి. ఒక గృహం అంటే, ఒక ఏకైక వ్యక్తి, లేదా పుట్టుక, వివాహం, లేదా దత్తతతో బంధుత్వం ఉండి కలిసి జీవిస్తున్న ఇద్దరు లేదా అంతకు మించిన వ్యక్తుల సమూహము. గృహం యొక్క సభ్యులలో జీవిత భాగస్వాములు, అర్హత పొందిన గృహ భాగస్వాములు, పిల్లలు, సంరక్షక బంధువులు, సంరక్షక బంధువుల పిల్లలు, మరియు గృహములో నివసించే ఏకైక వ్యక్తి, జీవిత భాగస్వామి, గృహ భాగస్వామి, లేదా ఆర్థికపరంగా బాధ్యులైన తల్లి/తండ్రి ఉండవచ్చు.

**5.6.2** **అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదిక.** రోగి అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదికను నెరవేర్చగలుగుతారా అని నిర్ధారించడానికి రోగి మదింపు చేయబడతారు.

**5.6.2.1** **అధిక వైద్య ఖర్చుల ఆధారంగా అర్హత.** దరఖాస్తు చేయడానికి 12-నెలల కాలవ్యవధికి ముందు అర్హత గల సేవల కొరకు తన వార్షిక గృహ ఆదాయంలో 10%

కంటే ఎక్కువ లేదా అందుకు సమానంగా జేబు నుండి అనుకోని విధంగా వైద్య మరియు ఔషధాల ఖర్చులను చేసిన స్థూల ఆదాయ స్థాయిని కలిగియున్న ఒక రోగి ఆర్థిక సహాయానికి అర్హులుగా ఉంటారు.

**5.6.2.1.1 KFHP/H అనుకోని జేబు నుండి చేసే ఖర్చులు.** KP సదుపాయాలలో చేసిన వైద్య మరియు ఔషధశాల ఖర్చులలో, అర్హతా సేవలకు సంబంధించిన సహ-చెల్లింపులు, డిపాజిట్లు, సహ-బీమా, తగ్గింపులు చేరి ఉంటాయి.

**5.6.2.1.2 KFHP/H-యేతరమైన అనుకోని జేబు నుండి చేసే ఖర్చులు.** అర్హత పొందిన వైద్యపరంగా అవసరమైన సేవలకు సంబంధించి KP-యేతర సదుపాయాలలో అందించబడే వైద్య, ఔషధ, మరియు దంత సంబంధిత ఖర్చులు, మరియు రోగి చేసిన ఖర్చులు (ఏవైనా రాయితీలు లేదా రద్దులు మినహాయించి) చేర్చబడతాయి. రోగి KP-యేతర సదుపాయాల నుండి అందుకున్న సేవల కొరకు వైద్య ఖర్చుల యొక్క డాక్యుమెంటేషన్ సమర్పించాల్సిన అవసరం ఉంటుంది.

**5.6.2.1.2.1** ఖర్చు చేసిన ఛార్జీలు KFHP/H యేతర ప్రదాత గనక రోగికి అర్హత ఉండిన ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని అందజేసినట్లయితే, ఆ ఛార్జీలు అర్హత గల వైద్య ఖర్చుగా పరిగణించబడటానికి ముందు రోగులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.6.2.1.3 హెల్త్ ప్లాన్ ప్రీమియములు.** అనుకోని జేబు నుండి చేసే ఖర్చులో ఆరోగ్య సంరక్షణ కవరేజీతో (అనగా, బకాయిలు లేదా ప్రీమియములు) ముడిపడి ఉన్న ఖర్చు చేరి ఉండదు.

**5.7 నిరాకరణలు మరియు అప్పీళ్ళు**

**5.7.1 నిరాకరణలు.** MFA కార్యక్రమానికి దరఖాస్తు చేసే మరియు అర్హతా ప్రాతిపదికను నెరవేర్చని రోగికి MFA కొరకు వారి అభ్యర్థన నిరాకరించబడిందని వ్రాతపూర్వకంగా తెలియజేయబడుతుంది.

**5.7.2 ఒక MFA నిరాకరణను ఎలా అప్పీలు చేయాలి.** MFA నిరాకరించబడిన రోగులు లేదా ఆమోదించబడి మరియు తాము అధిక MFA ప్రదానానికి అర్హులమని విశ్వసించే రోగులు నిర్ణయాన్ని అప్పీలు చేసుకోవచ్చు. ఇలా ఉంటే, అప్పీలు చేయడానికి రోగులు ప్రోత్సహించబడతారు: (1) ఇంతకు మునుపు ఆర్థికపరమైన డాక్యుమెంటేషన్ సమర్పించని వారు, లేదా (2) తమ ఇంటి ఆదాయము మారిన వారు. అప్పీలు ప్రక్రియను పూర్తి చేయడానికి సూచనలు MFA నిరాకరణ మరియు ఆమోదపు లేఖలలో అదే విధంగా MFA వెబ్‌సైట్ యందు చేర్చబడి ఉంటాయి. హోదా పొందిన KFHP/H సిబ్బందిచే అప్పీళ్ళు సమీక్షించబడి ఉండటం. తమ అప్పీలు యొక్క ఫలితం గురించి రోగులకు వ్రాతపూర్వకంగా తెలియజేసి ఉండటం. అప్పీలుపై నిర్ణయాలన్నీ అంతిమం.

**5.8 అవార్డు నిర్మాణము.** అర్హత కలిగిన గత బాకీ లేదా బకాయి ఉన్న నిల్వ మొత్తాలు, ఋణ సేకరణ ఏజెన్సీతో ఉంచిన నిల్వమొత్తాలు మరియు పెండింగ్ ఛార్జీలకు MFA ప్రదానములు వర్తింపజేయబడతాయి. MFA ప్రదానములలో, ఒక KP ప్రదాతచే నిర్ధారించబడినట్లుగాఅవసరమైన ఏదైనా ఫాలో-అప్ సేవల కొరకు అర్హతా కాలవ్యవధి కూడా చేరి ఉండవచ్చు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.8.1 అవార్డుకు ఆధారము.** MFA కార్యక్రమముచే చెల్లించబడిన రోగి వ్యయము, రోగి ఏమైనా ఆరోగ్య సంరక్షణ కవరేజీ కలిగి ఉన్నారా మరియు రోగి యొక్క గృహాదాయం ఆధారంగా నిర్ధారించబడుతుంది.

**5.8.1.1 ఆరోగ్య సంరక్షణ కవరేజీ లేకుండా MFA-అర్హులైన రోగి (బీమా చేయబడని రోగి).** అర్హత పొందిన బీమా చేయబడని ఒక రోగి, అర్హత పొందిన సేవలన్నింటి యొక్క ఖర్చులపై రాయితీని అందుకుంటారు.

**5.8.1.2 ఆరోగ్య సంరక్షణ కవరేజీ తో MFA-అర్హులైన రోగి (బీమా చేయబడిన వ్యక్తి).** అర్హత కల బీమా చేయబడిన రోగి అర్హత గల అన్ని సేవల కొరకు రోగి వ్యయముపై ఒక రాయితీని అందుకుంటారు, అవి (1) రోగి బాధ్యత వహించవలసియున్న ఖర్చులు, మరియు (2) బీమా క్యారియర్ చే చెల్లించబడనివి. బీమాచే కవర్ చేయబడని బిల్లు యొక్క భాగమును నిర్ధారించడానికి గాను, ప్రయోజనాల వివరణ (EOB) వంటి డాక్యుమెంటేషన్‌ని రోగి అందజేయాల్సి ఉంటుంది. అర్హులైన బీమా చేయబడిన రోగి ఏవైనా నిరాకరించబడిన క్లెయిముల కొరకు తమ బీమాదారుతో ఒక అప్పీలును దాఖలు చేయాల్సి ఉంటుంది. అర్హులైన బీమా చేయబడిన రోగులు తమ బీమాదారు నిరాకరించిన అప్పీలు యొక్క డాక్యుమెంటేషన్ అందించాల్సిన అవసరం ఉంటుంది.

**5.8.1.2.1 బీమా క్యారియర్ నుండి అందుకున్న చెల్లింపులు.** అర్హులైన బీమా చేయబడిన రోగి, KFHP/H చే అందించబడిన సేవల కొరకు ఏవైనా చెల్లింపులను ఆ రోగి యొక్క బీమా క్యారియర్ నుండి అందుకునేటట్లయితే వాటికై KFHP/H కు సంతకం చేయాల్సి ఉంటుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.8.1.3 రాయితీ షెడ్యూలు.** వైద్యపరమైన ఆర్థిక సహాయమునకు అర్హత పొందిన ఒక రోగికి KP విధించే మొత్తాలు, కార్యక్రమం కోసం రోగికి అర్హత కల్పించడానికి ఉపయోగించిన అర్హతా ప్రాతిపదిక రకంపై ఆధారపడి ఉంటాయి. పాలసీ క్రింద అందుబాటులోని రాయితీల గురించి అదనపు సమాచారము సంబంధిత అనుబంధంలో క్రోడీకరించబడింది. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

**5.8.1.3.1 ఊహాత్మకమైన అర్హతా నిర్ధారణ – ముందస్తుగా అర్హత పొందుట.** MFA అర్హత కోసం ముందస్తుగానే అర్హత పొందిన ఒక రోగి (సెక్షన్ 5.5.1 లో క్రోడీకరించబడినట్లుగా) రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీలపై 100% MFA రాయితీని అందుకుంటారు.

**5.8.1.3.2 KP చే ఊహాత్మక అర్హతా నిర్ధారణ – బకాయీ ఉన్న స్వీయ-చెల్లింపు నిల్వ మొత్తాలు.** పద్ధతి-ప్రకారం పరీక్షించబడిన ప్రాతిపదికను నెరవేర్చిన ఒక రోగి, రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీల ఒక వంతుపై స్లైడింగ్ స్కేల్ MFA రాయితీని అందుకుంటారు.

**5.8.1.3.3 KP - ఆర్థిక కష్టాల సూచనలు ద్వారా ఊహాత్మక అర్హత నిర్ధారణ.** ఆర్థికపరమైన ఇబ్బందుల ప్రాతిపదిక యొక్క సూచికలను నెరవేర్చుకునే ఒక రోగి, రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీలలో ఒక వంతుపై 100% MFA రాయితీని అందుకుంటారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.8.1.3.4 రోగి, పద్ధతి-ప్రకారం చేసే పరీక్షా ప్రాతిపదికను నెరవేర్చి ఉండటం.** పద్ధతి-ప్రకారం పరీక్షించబడిన ప్రాతిపదికను నెరవేర్చిన ఒక రోగి, రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీల ఒక వంతుపై స్లైడింగ్ స్కేల్ MFA రాయితీని అందుకుంటారు.

**5.8.1.3.5 రోగి, అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదికను నెరవేర్చి ఉండటం.** అధిక వైద్య ఖర్చుల ప్రాతిపదికను నెరవేర్చిన ఒక రోగి, రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీలపై 100% MFA రాయితీని అందుకుంటారు.

**5.8.1.4 పరిష్కరణల నుండి తిరిగిచెల్లింపులు.** తృతీయ పక్ష నష్టబాధ్యత / వ్యక్తిగత బీమా రక్షణ పరిష్కరణలు, చెల్లించువారు, లేదా వర్తింపును బట్టి చట్టబద్ధంగా బాధ్యులైన ఇతర వ్యక్తుల నుండి తిరిగి చెల్లింపులను KFHP/H రాబట్టుకుంటుంది.

**5.8.2 అవార్డు అర్హతా కాలవ్యవధి.** ఫాలో-అప్ సేవల కొరకు అర్హతా కాలవ్యవధి, ఆమోదించబడిన తేదీ, లేదా సేవలు అందించబడిన తేదీ, లేదా మందులు పంపిణీ చేయబడిన తేదీ నుండి మొదలవుతుంది. అర్హతా కాలవ్యవధి యొక్క వ్యవధి పరిమితమైన సమయం మాత్రమే మరియు ఈ క్రింది వాటితో సహా అనేక విధాలుగా KP యొక్క విచక్షణతో నిర్ధారించబడుతుంది:

**5.8.2.1 నిర్దిష్టమైన కాలవ్యవధి.** అర్హత గల ఫాలో-అప్ సేవలు మరియు చెడు ఋణ రెఫరల్ కు మునుపు గుర్తించబడిన రోగి వ్యయపు బకాయీ నిల్వమొత్తాల కొరకు గరిష్టంగా 365 రోజులు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.8.2.2 నైపుణ్యమైన నర్సింగ్, నిర్బంధ సేవలు మరియు మధ్యంతర సంరక్షణ.** KP వెలుపల అందించబడిన సేవల కొరకు గరిష్టంగా 30 రోజులు.

**5.8.2.3 మన్నిక గల వైద్య పరికర సామాగ్రి.** విక్రేత సరఫరా చేసిన వైద్యపరికర సామాగ్రి కొరకు గరిష్టంగా 180 రోజులు.

**5.8.2.4 చికిత్స యొక్క క్రమము లేదా సంరక్షణ యొక్క ఘట్టము.** ఒక KP ప్రదాతచే నిర్ధారించబడిన విధంగా ఒక చికిత్సా కోర్సు కొరకు మరియు/లేదా సంరక్షణ యొక్క ఘట్టానికి గరిష్టంగా 180 రోజులు.

**5.8.2.5 ఆర్థిక సహాయం కోసం తిరిగి దరఖాస్తు చేసుకొనుట.** ప్రస్తుతమున్న అవార్డు యొక్క గడువు తేదీకి ముందు ప్రారంభ ముప్పై (30) రోజులు మరియు ఆ తర్వాత ఏ సమయంలోనైనా, కార్యక్రమం కోసం ఒక రోగి తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు.

**5.8.3 అవార్డు రద్దు చేయబడింది, ఆపబడింది లేదా సవరించబడింది.** కొన్ని సందర్భాలలో, తన విచక్షణ మేరకు KFHP/H ఒక MFA ప్రదానమును రద్దు చేయవచ్చు, ఆపవచ్చు లేదా సవరించవచ్చు. అట్టి సందర్భాలలో ఇవి చేరి ఉంటాయి:

**5.8.3.1 మోసం, చోరీ, లేదా ఆర్థికపరమైన మార్పులు.** మోసం యొక్క ఒక ఉదంతము, తప్పుగా చూపించడం, చోరీ, రోగి యొక్క ఆర్థిక పరిస్థితిలో మార్పులు, లేదా MFA కార్యక్రమం యొక్క సమగ్రతను కించపరచే ఇతర పరిస్థితి.

**5.8.3.2 ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆరోగ్య కవరేజీ కార్యక్రమాల కొరకు అర్హులు.** ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆరోగ్య కవరేజీ కార్యక్రమాల కొరకు స్క్రీన్ చేయబడిన ఒక రోగి అర్హులుగా ఉంటారని ఊహించబడినా ఆ కార్యక్రమాల కొరకు దరఖాస్తు ప్రక్రియకు సహకరించని వారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.8.3.3 గుర్తించబడిన ఇతర చెల్లింపు మూలములు.** ఒక రోగి MFA ప్రదానమును అందుకున్న తర్వాత ఆరోగ్య కవరేజీ లేదా ఇతర చెల్లింపు మూలములు గుర్తించబడితే అర్హతా సేవల కొరకు వెనక్కి తిరుగు ఛార్జీల విధింపుకు కారణమవుతుంది. ఒకవేళ ఇది జరిగినట్లయితే, రోగి బిల్లు యొక్క ఆ వంతుకు బిల్లు చేయబడరు, అది (1) రోగి వ్యక్తిగతంగా బాధ్యులై ఉన్న భాగం మరియు (2) వారి ఆరోగ్య కవరేజీ లేదా ఇతర చెల్లింపు మూలముచే చెల్లించబడనిది.

**5.8.3.4 ఆరోగ్య కవరేజీలో మార్పు.** ఆరోగ్య సంరక్షణ కవరేజీ మార్పును అనుభవిస్తున్న రోగిని MFA కార్యక్రమానికి తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అడుగుతారు.

**5.8.3.5 ఇంటి ఆదాయములో మార్పు.** ఇంటి ఆదాయములో మార్పును అనుభవిస్తున్న ఒక రోగిని MFA కార్యక్రమానికి తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అడుగుతారు.

**5.9 ఛార్జీలపై పరిమితి.** ఒక Kaiser Foundation Hospital వద్ద అందించబడే అర్హమైన ఆసుపత్రి చార్జీల కొరకు MFA-అర్హులైన రోగులకు పూర్తి డాలర్ మొత్తము (అనగా, స్థూల ఛార్జీలు) ను విధించడం నిషేధించబడింది. ఒక Kaiser Foundation Hospital వద్ద అర్హమైన ఆసుపత్రి సేవలను అందుకున్న మరియు MFA కార్యక్రమం కోసం అర్హులైన ఒక రోగి MFA ప్రదానమును అందుకోకుండా ఉంటే లేదా MFA ప్రదానమునిరాకరించబడి ఉంటే, వారికి ఆ సేవల కొరకు సాధారణంగా బిల్లు చేయబడే మొత్తాల (AGB) కంటే ఎక్కువగా ఛార్జీ చేయబడదు.

**5.9.1 సాధారణంగా బిల్లు చేయబడే మొత్తాలు.** అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన ఇతర సంరక్షణ కొరకు బీమా వర్తింపు ఉన్న వ్యక్తులకు సాధారణంగా బిల్లు చేయబడిన మొత్తాలు (AGB) అట్టి సంరక్షణ KP సదుపాయాల కొరకు వర్తించే ప్రాంతీయ నిర్దిష్ట అనుబంధం యొక్క సెక్షన్ VII లో వివరించబడినట్లుగా నిర్ధారించబడతాయి. *Kaiser Permanente ప్రాంతాల కొరకు అనుబంధ పత్రం, జతపరచిన పత్రాలు 1-8 కొరకు జోడింపును చూడండి.*

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.10 సేకరణ చర్యలు**

**5.10.1 సహేతుకమైన నోటిఫికేషన్ ప్రయత్నాలు.** KFHP/H లేదా దాని తరఫున పనిచేస్తున్న ఒక ఋణ సేకరణ ఏజెన్సీ, MFA కార్యక్రమం గురించి గత బాకీ లేదా బకాయీ ఉన్న నిల్వమొత్తాలను రోగులకు తెలియజేయడానికి గాను చేసే సహేతుకమైన నోటిఫికేషన్ ప్రయత్నాలు. సహేతుకమైన నోటిఫికేషన్ ప్రయత్నాలలో ఇవి చేరి ఉంటాయి:

**5.10.1.1** అర్హత పొందియున్న వారికి MFA అందుబాటులో ఉందని ఖాతాదారుకు తెలియజేస్తూ మొదట విడుదల చేసిన ప్రకటన తర్వాత 120 రోజుల లోపున ఒక లిఖితపూర్వక నోటీసును అందజేయడం.

**5.10.1.2** KFHP/H లేదా ఋణ సేకరణ ఏజెన్సీ రోగి వ్యయం నిల్వమొత్తం చెల్లింపు కొరకు చర్యలు ప్రారంభించాలని అనుకుంటున్నదనీ, మరియు అటువంటి చర్యలకు గడువు లిఖితపూర్వక నోటీసు ఇవ్వబడిన నాటి నుండి 30 రోజులకు ముందు ఉండదనీ తెలియజేస్తూ అసాధారణ సేకరణ చర్యల (ECAల) జాబితాతో లిఖితపూర్వక నోటీసును అందజేయడం.

**5.10.1.3** మొదటి ఆసుపత్రి రోగి స్టేట్‌మెంట్ తో MFA పాలసీ యొక్క సాదా భాష సారాంశమును అందించుట.

**5.10.1.4** MFA పాలసీ గురించి మరియు MFA దరఖాస్తు ప్రక్రియ ద్వారా సహాయతను ఎలా పొందాలనేదాని గురించి ఖాతాదారుకు మాటపూర్వకంగా తెలియజేయడానికి ప్రయత్నించుట.

**5.10.1.5** ఒక ఋణ సేకరణ ఏజెన్సీకి గత బాకీలు లేదా రోగి బకాయీ పడి ఉన్న నిల్వమొత్తాలను బదలాయించడానికి ముందు, అభ్యర్థనపై కార్యక్రమ అర్హతను నిర్ధారించుట.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.10.2** అసాధారణమైన సేకరణ చర్యలు ఆపివేయబడ్డాయి**.** ఒకవేళ రోగి ఈ క్రింది విధంగా ఉంటే, KFHP/H తన తరఫున ఒక రోగిపై అసాధారణమైన సేకరణ చర్యలను (ECAలు) నిర్వహించదు లేదా అందుకు ఋణ సేకరణ ఏజెన్సీలను అనుమతించదు:

**5.10.2.1** ఒక చురుకైన MFA అవార్డు కలిగి ఉండటం, లేదా

**5.10.2.2** ECAలు మొదలైన తర్వాత ఒక MFA దరఖాస్తు చేసి ఉండటం. అంతిమ అర్హతా నిర్ధారణ చేయబడే వరకూ ECAలు ఆపివేయబడతాయి.

**5.10.3 అనుమతించదగిన అసాధారణమైన సేకరణ చర్యలు.**

**5.10.3.1 సహేతుకమైన ప్రయత్నాల అంతిమ నిర్ధారణ.** ఏవైనా ECAలను మొదలుపెట్టడానికి ముందు, ప్రాంతీయ రెవిన్యూ సైకిల్ పేషెంట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లీడర్ ఈ క్రింది అంశాలను నిర్ధారించుకుంటారు:

**5.10.3.1.1** MFA కార్యక్రమం యొక్క రోగిని ప్రకటించడానికి సహేతుకమైన ప్రయత్నాలను పూర్తి చేయుట, మరియు

**5.10.3.1.2** MFA కొరకు దరఖాస్తు చేసుకోవడానికి రోగికి మొదటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ నుండి కనీసం 240 రోజుల సమయం ఇవ్వబడుతోంది.

**5.10.3.2 Consumer Credit Agencies లేదా క్రెడిట్ బ్యూరోలకు రిపోర్టు చేయుట.** KFHP/H లేదా దాని తరఫున పని చేస్తున్న సేకరణ ఏజెన్సీ, వినియోగదారు క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీలు లేదా క్రెడిట్ బ్యూరోలకు ప్రతికూల సమాచారమును రిపోర్టు చేయవచ్చు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.10.3.3 న్యాయపరమైన లేదా పౌర చర్యలు.** ఏవైనా న్యాయపరమైన లేదా పౌర చర్యలు ప్రారంభించబోయే ముందు, రోగి MFA కార్యక్రమానికి అర్హులా అని నిర్ధారించడానికి గాను KFHP/H బాహ్య డేటా వనరులను ఉపయోగించి రోగి యొక్క ఆర్థిక స్థితిని మదింపు చేస్తుంది.

**5.10.3.3.1 MFA కొరకు అర్హులు.** MFA కార్యక్రమం కోసం అర్హులైన రోగులపై ఎటువంటి అదనపు చర్యలు చేపట్టబడవు. MFA కొరకు అర్హత పొందిన ఖాతాలు రద్దు చేయబడతాయి మరియు పునరాలోచన ప్రాతిపదికన తిరిగి ఇవ్వబడతాయి.

**5.10.3.3.2 MFA కొరకు అర్హులు కాదు.** చాలా పరిమితమైన ఉదంతాలలో, ప్రాంతీయ ముఖ్య ఆర్థిక అధికారి లేదా కంట్రోలర్ నుండి ముందస్తు అనుమతితో ఈ క్రింది చర్యలు నిర్వహించబడవచ్చు:

**5.10.3.3.2.1** వేతనాల కోతలు

**5.10.3.3.2.2 న్యాయ దావాలు/ పౌర చర్యలు.** నిరుద్యోగి మరియు ఎటువంటి గుర్తించదగిన ఆదాయము లేని వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరగదు.

**5.10.3.3.2.3** నివాసాలపై తాత్కాలిక హక్కులు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.10.4 నిషేధించబడిన అసాధారణమైన సేకరణ చర్యలు.** KFHP/H ఈ క్రింది చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించదు, అనుమతించదు, లేదా ఋణ సేకరణ ఏజెన్సీలు అలా చేయడానికి అనుమతించదు:

**5.10.4.1** ఒక ఖాతాదారు మునుపటి బాకీ మొత్తాన్ని చెల్లించనందుకు గాను సంరక్షణను విభేధించుట లేదా నిరాకరించుట, లేదా అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణను అందించడానికి ముందు చెల్లించమని అడుగుట.

**5.10.4.2** ఒక ఖాతాదారుడి రుణాన్ని మూడవ వ్యక్తికి అమ్మండి.

**5.10.4.3** ఆస్తుల స్వాధీనం లేదా ఖాతాల జప్తు.

**5.10.4.4** అరెస్టు కోసం వారెంట్లును జారీ చేయడానికి అభ్యర్థించండి.

**5.10.4.5** బాడీ అటాచ్ మెంట్ ఆదేశాలను అభ్యర్థించండి.

**5.11 విపత్తు మరియు సార్వజనిక ఆరోగ్య అత్యవసర ప్రతిస్పందన.** రాష్ట్రం లేదా ఫెడరల్ ప్రభుత్వం ద్వారా విపత్తులు లేదా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులను అర్హతగా, ఒక ప్రసిద్ధమైన సంఘటన ద్వారా ప్రభావితమైన సమాజానికి మరియు రోగులకు అందుబాటులో ఉన్న సహాయాన్ని పెంచేందుకు, KFHP/H తన MFA ప్రోగ్రామ్ లో అర్హత ప్రమాణాలను మరియు అప్లికేషన్ ప్రక్రియలను తాత్కాలికంగా సవరించవచ్చు.

**5.11.1 సంభావ్య అర్హత సవరణలు.** MFA అర్హత ప్రమాణాలకు తాత్కాలిక మార్పులు వీటిలో ఉండవచ్చు:

**5.11.1.1** అర్హత పరిమితులను తాత్కాలికంగా తొలగించడం.

**5.11.1.2** పరీక్షా ప్రమాణాల పరిమితి మార్గాలను పెంచడం.

**5.11.1.3** అధిక వైద్య ఖర్చుల ప్రమాణాల పరిమితి మార్గాలను తగ్గించడం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**5.11.2 సంభావ్య అప్లికేషన్ ప్రక్రియ మార్పులు.** MFA అప్లికేషన్ ప్రక్రియలో తాత్కాలిక మార్పులు వీటిని కలిగి ఉండవచ్చు:

**5.11.2.1** రోగులకు ప్రాథమిక ఆర్థిక సమాచారాన్ని (అనగా, ఆదాయం, ఏదైనా ఉంటే, మరియు ఆర్థిక మూలాలు) అందించడానికి, (1) బాహ్య డేటా వనరులను ఉపయోగించి వారి ఆర్థిక స్థితిని ధృవీకరించలేనప్పుడు, (2) సంఘటన కారణంగా అభ్యర్థించిన ఆర్థిక సమాచారం అందుబాటులో లేనప్పుడు, (3) అర్హతను ప్రత్యక్షంగా చూపించడానికి సరైన ఆధారాలు లేనప్పుడు దాని చెల్లుబాటును ధృవీకరించడానికి అనుమతిస్తుంది.

**5.11.2.2** కుటుంబ ఆదాయాన్ని నిర్ణయించేటప్పుడు ఈ సంఘటన కారణంగా భవిష్యత్తులో వేతనాలు / ఉపాధి కోల్పోయే ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటారు.

**5.11.3 ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి సమాచారం.** తాత్కాలిక MFA ప్రోగ్రామ్ మార్పులను వివరించే సమాచారం MFA ప్రోగ్రామ్ వెబ్ పేజీలో మరియు ప్రభావిత ప్రాంతాల్లోని KP సౌలభ్యముల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచబడుతుంది.

## 6.0 అనుబంధ పత్రాలు/సూచనలు

### 6.1 అనుబంధ పత్రాలు

**6.1.1** అనుబంధ పత్రం A – నిబంధనల పదకోశం

### 6.2 చేర్పులు/జోడింపులు

**6.2.1** జోడింపు 1 – Kaiser Permanente Colorado కొరకు అనుబంధ పత్రం

**6.2.2** జోడింపు 2 – Kaiser Permanente Georgia కొరకు అనుబంధ పత్రం

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**6.2.3** జోడింపు 3 – Kaiser Permanente Hawaii కొరకు అనుబంధ పత్రం

**6.2.4** జోడింపు 4 – Kaiser Permanente Mid-Atlantic States కొరకు అనుబంధ పత్రం

**6.2.5** జోడింపు 5 – Kaiser Permanente Northern California కొరకు అనుబంధ పత్రం

**6.2.6** జోడింపు 6 – Kaiser Permanente Northwest కొరకు అనుబంధ పత్రం

**6.2.7** జోడింపు 7 – Kaiser Permanente Southern California కొరకు అనుబంధ పత్రం

**6.2.8** జోడింపు 8 – Kaiser Permanente Washington కొరకు అనుబంధ పత్రం

## 6.3 సూచనలు

**6.3.1** Patient Protection and Affordable Care Act, Public Law 111-148 (124 Stat. 119 (2010))

**6.3.2** Federal Register and the Annual Federal Poverty Guidelines

**6.3.3** Internal Revenue Service Publication, 2014 Instructions for Schedule H (Form 990)

**6.3.4** Internal Revenue Service Notice 2010-39

**6.3.5** Internal Revenue Service Code, 26 CFR Parts 1, 53, and 602, RIN 1545-BK57; RIN 1545-BL30; RIN 1545-BL58 – Additional Requirements for Charitable Hospitals

**6.3.6** California Hospital Association – Hospital Financial Assistance Policies & Community Benefit Laws, 2015 Edition

**6.3.7** Catholic Health Association of the United States – A Guide for Planning & Reporting Community Benefit, 2012 Edition

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**6.3.8** ప్రదాత జాబితాలు. ప్రదాత జాబితాలు, క్రింది వాటి కోసం KFHP/H వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి:

**6.3.8.1** Kaiser Permanente of Hawaii (www.kp.org/mfa/hawaii)

**6.3.8.2** Kaiser Permanente of Northwest (www.kp.org/mfa/nw)

**6.3.8.3** Kaiser Permanente of Northern California (www.kp.org/mfa/ncal)

**6.3.8.4** Kaiser Permanente of Southern California (www.kp.org/mfa/scal)

**6.3.8.5** Kaiser Permanente of Washington (www.kp.org/mfa/wa)

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**అనుబంధ పత్రం A – నిబంధనల పదకోశం**

**కమ్యూనిటీ MFA (CMFA) –** KP సౌలభ్యముల వద్ద తక్కువ ఆదాయం ఉండి బీమా లేనటువంటి వారికి, తక్కువ భీమా ఉన్నటువంటి రోగులకు వైద్యపరంగా అవసరమైన సంరక్షణను అందించడానికి కమ్యూనిటీ ఆధారిత మరియు భద్రతా నెట్ సంస్థలతో కలిసి పనిచేసే ప్రణాళికాబద్ధమైన వైద్య ఆర్థిక సహాయ కార్యక్రమాలు.

**రుణ సేకరణ ఏజెన్సీలు –** ఒక వ్యక్తి లేదా సంస్థ, ప్రత్యక్ష లేదా పరోక్ష చర్య ద్వారా, రుణగ్రహీత లేదా రుణ కొనుగోలుదారుకు బకాయి పడిన లేదా బకాయి ఉందని ఆరోపించబడిన రుణాన్ని సేకరించడానికి లేదా వసూలు చేయడానికి ప్రయత్నించే లేదా ఆచరించే వ్యక్తి లేదా సంస్థ.

**మన్నిక గల వైద్య పరికర సామాగ్రి (DME) –** ప్రామాణిక కేన్లు,క్రచెస్, నెబ్యులైజర్లు, ఉద్దేశించబడిన ప్రయోజనకరమైన సరఫరాలు, ఇంట్లో ఉపయోగించడానికి డోర్ ట్రాక్షన్ యూనిట్లు, వీల్ చైర్లు, వాకర్లు, ఆసుపత్రి పడకలు మరియు DME ప్రమాణాల ప్రకారం ఇంట్లో ఉపయోగించడానికి ఆక్సిజన్, వీటిని కలిగి ఉమ్టుంది, కానీ వీటికే పరిమితం కాదు. DMEలో ఆర్థోటిక్స్, ప్రోస్థెటిక్స్ (ఉదా. డైనమిక్ స్ప్లింట్లు/ఆర్థోసెస్ మరియు కృత్రిమ స్వరపేటిక మరియు సరఫరాలు) మరియు ఓవర్-ది-కౌంటర్ సరఫరాలు మరియు మృదువైన వస్తువులు (ఉదా. యూరాలజికల్ సరఫరాలు మరియు గాయం సరఫరాలు) కలిగి ఉండవు.

**అర్హత ఉన్నటువంటి రోగి –** ఈ పాలసీలో వివరించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వ్యక్తి, రోగి (1) బీమా చేయని వ్యక్తి అయినా; (2) పబ్లిక్ ప్రోగ్రామ్ ద్వారా కవరేజీని అందుకుంటారు (ఉదా., Medicare, Medicaid లేదా ఆరోగ్య బీమా మార్పిడి ద్వారా కొనుగోలు చేయబడిన సబ్సిడీ ఆరోగ్య సంరక్షణ కవరేజ్); (3) KFHP కాకుండా ఇతర ఆరోగ్య పథకం ద్వారా బీమా చేయబడతారు; లేదా (4) KFHP ద్వారా కవర్ చేయబడతారు.

**బాహ్య డేటా వనరులు –** రోగి యొక్క ఆర్థిక సామర్థ్య స్కోరును లెక్కించడానికి, అదే ప్రమాణాల ఆధారాలతో ప్రతి రోగిని అంచనా వేసే పబ్లిక్ రికార్డ్ డేటాబేస్ ఆధారంగా, ఒక నమూనాను ఉపయోగించడం ద్వారా ఆర్థిక అవసరాన్ని అంచనా వేయడానికి థర్డ్-పార్టీ వెండర్లు రోగి యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సమీక్షిస్తారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్ (FPG) –** United States Department of Health and Human Services నిర్ణయించిన విధంగా పేదరికం కోసం వార్షిక ఆదాయ స్థాయిలు నిర్ణయించబడతాయి మరియు ఫెడరల్ రిజిస్టర్లో ప్రతి సంవత్సరం నవీకరించబడతాయి.

**ఫైనాన్షియల్ కౌన్సిలింగ్ –** KP సౌకర్యాలలో అందించే సేవలకు చెల్లించడానికి అందుబాటులో ఉన్న వివిధ ఫైనాన్సింగ్ మరియు ఆరోగ్య కవరేజీ ఎంపికలను అన్వేషించి రోగులకు సహాయపడటానికి ఈ ప్రక్రియ ఉపయోగించబడుతుంది. ఫైనాన్షియల్ కౌన్సిలింగ్ ను కోరుకునే రోగుల్లో స్వీయ-చెల్లింపు, బీమా లేనివారు, తక్కువ భీమా ఉన్నవారు మరియు రోగి పూర్తి రుణాలను చెల్లించలేని అసమర్థతను వ్యక్తం చేసిన వారు ఉంటారు.

**నిరాశ్రయులు –** క్రింద వివరించ బడిన విధంగా, ఒక వ్యక్తి జీవన పరిస్థితికి స్థితి స్థాయిల వివరణ:

- కార్లు, పార్కులు, ఫుట్ పాత్ లు, పాడుబడిన భవనాలు (వీధిలో) లాంటి మానవ నివాసానికి ఉద్దేశించబడనటువంటి ప్రదేశాలలో.
- అత్యవసర ఆశ్రయ స్థలంలో.
- మొదటగా వీధుల నుండి లేదా అత్యవసర ఆశ్రయ స్థలాల నుండి వాస్తవంగా వచ్చినటువంటి నిరాశ్రయులకు పరివర్తన లేదా సహాయక గృహాల నిర్మాణం.
- పైన పేర్కొన్న ప్రదేశాల వారు ఏదైనా ఒక ఆసుపత్రిలో లేదా ఇతర సంస్థలలో స్వల్ప సమయం (వరుసగా 30 రోజుల వరకు) గడుపుతున్నవారు.
- ఒక ప్రైవేట్ నివాస స్థలం నుండి వారం రోజుల్లో ఖాళీ చేయబడుతున్నవారు లేదా తదుపరి నివాసాన్ని గుర్తించకుండా గృహ హింస పరిస్థితి నుండి పారిపోతున్నవారు, నివాసాన్ని పొందడానికి అవసరమైన వనరులు, మద్దతు యంత్రాంగాలు లేని వారు.
- మానసిక ఆరోగ్యం లేదా మాదకద్రవ్యాల దుర్వినియోగ చికిత్సా సదుపాయం వంటి ఒక సంస్థ నుండి వారం రోజుల్లో డిశ్చార్జ్ చేయబడేవారు, ఇందులోని వ్యక్తి వరుసగా 30 రోజులకు పైగా నివాసిగా ఉన్నవారు, తదుపరి నివాసాన్ని గుర్తించలేనివారు, నివాసాన్ని పొందడానికి అవసరమైన ఆర్థిక వనరులు మరియు సామాజిక మద్దతు లాంటి యాంత్రాంగాలు లేని వారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**KP –** Kaiser Permanente Insurance Company (KPIC) మినహా Kaiser Foundation Hospitals మరియు అనుబంధ-ఆసుపత్రి క్లినిక్‌లు, Kaiser Foundation Health Plans, Permanente Medical Groups, మరియు వాటి సంబంధిత అనుబంధ సంస్థలు ఇందులో ఉన్నాయి.

**KP సౌకర్యాలు –** రోగి సంరక్షణ కొరకు విమోచన (ఉదా. ఒక భవనం, లేదా KP అంతస్తు, యూనిట్, లేదా KP-యేతర భవనం యొక్క ఇతర అంతర్గత లేదా బాహ్య ప్రాంతం) తో సహా KP వ్యాపార విధులను నిర్వహించడానికి KP యాజమాన్యంలోని లేదా లీజుకు తీసుకున్న ఒక భవనం యొక్క అంతర్గత మరియు బాహ్య ప్రాంగణంతో సహా ఏదైనా భౌతిక ప్రాంగణం కావచ్చు.

**అంచనా-పరీక్షించబడింది –** ఫెడరల్ పావర్టీ గైడ్ లైన్స్ లో పేర్కొన్న నిర్దిష్ట శాతం కంటే వ్యక్తి యొక్క కుటుంబ ఆదాయం ఎక్కువగా ఉందా లేదా అనే దాని ఆధారంగా ఒక పబ్లిక్ కవరేజ్ ప్రోగ్రామ్ లేదా MFA కొరకు అర్హతను నిర్ణయించడానికి రోగి అందించిన బాహ్య సమాచార మూలాలు లేదా సమాచారాన్ని ఉపయోగించే పద్ధతి.

**Medical Financial Assistance (MFA) –** వారి వైద్యపరంగా అవసరమైన సేవలు, ఉత్పత్తులు లేదా మందుల యొక్క అన్ని లేదా కొంత భాగాన్ని చెల్లించలేనివారు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ చెల్లింపుదారుల మూలాలను కోల్పోయినా, అర్హులైన రోగులకు వైద్య ఖర్చులను చెల్లించడానికి అవార్డులను అందించే కార్యక్రమం. రోగి సంరక్షణ ఖర్చులో కొంత భాగాన్ని లేదా మొత్తం ఖర్చును చెల్లించడానికి సహాయం కోసం వ్యక్తులు ప్రోగ్రామ్ ప్రమాణాలను చేరుకోవాల్సి ఉంటుంది.

**వైద్య సామాగ్రి –** వైద్యపరంగా అవసరమైన సేవను అందించేటప్పుడు లైసెన్స్ పొందిన ఆరోగ్య సంరక్షణ ప్రదాత ద్వారా వర్తించే స్ప్లింట్లు, స్లింగ్లు, గాయం డ్రెస్సింగ్లు మరియు బ్యాండేజీలు వంటి పునర్వినియోగపరచలేని వైద్య వస్తువుల, మరొక మూలం నుండి రోగి కొనుగోలు చేసిన లేదా పొందబడిన వస్తువులను మినహాయించబడుతుంది.

**రోగి ఖర్చు –** బీమా లేదా ప్రభుత్వ నిధులతో కూడిన బహిరంగ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా వాపస్ ఇవ్వబడని KP సౌకర్యాలను (ఉదా. ఆసుపత్రులు, ఆసుపత్రి-అనుబంధ క్లినిక్ లు, వైద్య కేంద్రాలు, వైద్య కార్యాలయ భవనాలు మరియు అవుట్ పేషెంట్ ఫార్మసీలు) అందుకున్న సంరక్షణ కొరకు రోగికి బిల్ చేయబడిన ఛార్జీల భాగం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.

**ఫార్మసీ మాఫీలు –** Medicare పార్ట్ D కింద కవర్ చేయబడిన అవుట్ పేషెంట్ ప్రిస్క్రిప్షన్ మందుల కోసం వారి ఖర్చు వాటాను భరించలేని తక్కువ ఆదాయం ఉన్నటువంటి KP Senior Advantage Medicare పార్ట్ D సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

**భద్రతా వలయం –** ప్రభుత్వ ఆసుపత్రి, సార్వజనిక వైద్యశాల, చర్చి, నిరాశ్రయుల ఆశ్రయం, సంచార వైద్యశాల, పాఠశాల మొదలైన సార్వజనిక స్థలాలలో బీమా లేనివారికి లేదా నిరుపేదలకు ప్రత్యక్ష వైద్య సంరక్షణ సేవలను అందించే లాభాపేక్షలేని సంస్థలు మరియు/లేదా ప్రభుత్వ సంస్థల వ్యవస్థలు మొదలైనవి.

**తక్కువగా బీమా చేయబడినవారు –** ఒక వ్యక్తి ఆరోగ్య సంరక్షణ కవరేజీ కలిగి ఉన్నప్పటికీ, బీమా ప్రీమియంలు, కోపేమెంట్లు, సహ భీమా మరియు మినహాయింపులు చెల్లించాల్సిన బాధ్యత చాలా ముఖ్యమైన ఆర్థిక భారం అని కనుగొన్న వ్యక్తి, జేబు వెలుపల ఖర్చుల కారణంగా రోగికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను ఆలస్యం అవ్వడం లేదా పొందలేకపోవడం జరుగుతుంది.

**భీమా లేనివారు –** ఆరోగ్య సంరక్షణ సేవలకు చెల్లించడానికి సహాయపడే ఆరోగ్య సంరక్షణ భీమా లేదా ఫెడరల్- లేదా రాష్ట్ర-ప్రాయోజిత ఆర్థిక సహాయం లేని వ్యక్తి.

**బలహీనమైన జనాభా –** సామాజిక ఆర్థిక స్థితి, అనారోగ్యం, జాతి, వయస్సు లేదా ఇతర వైకల్య కారకాల కారణంగా సాధారణ జనాభా కంటే ఆరోగ్యం మరియు శ్రేయస్సు ఎక్కువ ప్రమాదంలో ఉన్నట్లు పరిగణించబడుతున్న జనాభా సమూహాలు.

**బాడీ అటాచ్ మెంట్ రిట్(లు) –** సివిల్ కోర్టు ధిక్కరణకు గురైన వ్యక్తిని అరెస్టు వారెంట్ తరహాలో కోర్టు ముందు హాజరుపర్చేందుకు అధికారులను ఆదేశిస్తూ కోర్టు ప్రారంభించడం.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**అనుబంధ పత్రం: Kaiser Permanente Washington**

**అనుబంధ పత్రం అమలు తేదీ: జనవరి 1, 2024**

**I. Washington సదుపాయాల Kaiser Foundation Health Plan.** ఈ పాలసీ WA సదుపాయాల యొక్క అన్ని Kaiser Foundation Health Plan అంతటికీ (ఉదా. ఆసుపత్రులు, ఆసుపత్రి-అనుబంధ వైద్యశాలలు, వైద్య కేంద్రాలు మరియు వైద్య కార్యాలయ భవనాలు) మరియు ఔట్‌పేషెంట్ ఫార్మసీలకు వర్తిస్తుంది. Washington ఆసుపత్రుల Kaiser Foundation Health Plan వీటిని చేరి ఉంటుంది:

Kaiser Permanente Central Hospital

**II. MFA పాలసీ కింద అర్హత ఉన్నటువంటి మరియు అర్హత లేనటువంటి అదనపు సేవలు**

a. **అదనపు అర్హత సేవలు**

i. వైద్యపరంగా అవసరమని నిర్ధారించబడి మరియు ఒక KP ప్రొవైడరుచే ఆర్డరు చేయబడి మరియు KP ఆడియాలజీ/వినికిడి కేంద్రం ద్వారా కొనుగోలు చేయబడిన వినికిడి సాధనాలు.

ii. వైద్యపరంగా అవసరమని నిర్ధారించబడి మరియు ఒక KP ప్రొవైడరుచే ఆర్డరు చేయబడి మరియు KP ఐ కేర్ ద్వారా కొనుగోలు చేయబడిన కంటి వస్తువులు మరియు హార్డ్ వేర్.

**III. ప్రొవైడర్లు MFA పాలసీకి లోబడి ఉంటారు మరియు దానికి లోబడి ఉండరు.** KFH సదుపాయాలలో MFA పాలసీకి లోబడి ఉండే మరియు లోబడి ఉండని ప్రొవైడర్ల జాబితా KFHP/H MFA వెబ్‌సైట్ అయిన www.kp.org/mfa/wa పైన ఎటువంటి ఛార్జీ లేకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.

**IV. ప్రోగ్రామ్ సమాచారం మరియు MFA కోసం దరఖాస్తు చేయడం.** MFA పాలసీ కాపీలు, దరఖాస్తు ఫారములు, సూచనలు మరియు సాదా భాషా సారాంశాలు (అనగా, కార్యక్రమం బ్రోచర్ లు)తో సహా MFA కార్యక్రమ సమాచారం ఎలక్ట్రానిక్ ఫార్మాట్ లేదా హార్డ్ కాపీలో ఎటువంటి చార్జీలు లేకుండా సామాన్య ప్రజలకు అందుబాటులోఉంటుంది. KFHP/H నుండి సంరక్షణ పొందుతున్న సమయంలో లేదా అటు తరువాత, ఆన్ లైన్లో, వ్యక్తిగతంగా, టెలిఫోన్ ద్వారా లేదా కాగితపు దరఖాస్తు సహా అనేక విధాలుగా ఒక రోగి MFA ప్రోగ్రామ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. (పాలసీలోని విభాగాలు 5.3 మరియు 5.4 చూడండి.)

a. **KFHP/H వెబ్‌సైట్ నుండి ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తి చేసి సమర్పించండి.** ఒక రోగి www.kp.org/mfa/wa వద్ద MFA వెబ్ సైట్ నుండి దరఖాస్తు సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ప్రారంభించవచ్చు మరియు సమర్పించవచ్చు.

b. **KFHP/H వెబ్ సైట్ నుంచి ప్రోగ్రామ్ సమాచారాన్ని డౌన్ లోడ్ చేసుకోవచ్చు.** ప్రోగ్రామ్ సమాచారం గురించి ఎలక్ట్రానిక్ కాపీలు MFA వెబ్‌సైట్‌లో www.kp.org/mfa/wa లో అందుబాటులో ఉంటాయి.

c. **ప్రోగ్రామ్ సమాచారాన్ని ఎలక్ట్రానిక్ విధానంలో అభ్యర్థించండి.** ప్రోగ్రామ్ సమాచారం యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు medfinassist@kp.org వద్ద అభ్యర్థనలు ఇమెయిల్ ద్వారా అందుబాటులో ఉంటాయి.

d. **కార్యక్రమం సమాచారాన్ని పొందండి లేదా వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోండి.** Kaiser Foundation Hospitals విభాగం Iలో, జాబితా చేయబడిన *Kaiser Foundation Hospitals* లోని చేర్చుకునే మరియు అత్యవసర విభాగాలలో కార్యక్రమ సమాచారం అందుబాటులో ఉంటుంది. ప్రతి KP అత్యవసర సంరక్షణ సదుపాయములో సిబ్బంది కూడా బిజినెస్ కార్యాలయమందు అందుబాటులో ఉంటారు. ఏదైనా Kaiser Permanente సదుపాయములోని బిజినెస్ కార్యాలయం లేదా చెక్-ఇన్ డెస్క్ వద్ద సిబ్బంది అందుబాటులో ఉంటారు.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

e. **కార్యక్రమ సమాచారాన్ని అభ్యర్థించండి లేదా టెలిఫోన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి.** సమాచారం ఇవ్వడానికి, MFA అర్హతను నిర్ధారించడానికి, మరియు ఒక రోగి MFA కొరకు దరఖాస్తు చేసుకోవడానికి సహాయపడేందుకై టెలిఫోన్ ద్వారా సిబ్బంది అందుబాటులో ఉంటారు. సోమవారం నుండి శుక్రవారం వరకూ ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకూ PST ఇక్కడ సిబ్బందిని కలుసుకోవచ్చు:

టెలిఫోన్ నంబరు: 1-800-442-4014 (TTY **711**)

f. **కార్యక్రమ సమాచారాన్ని అభ్యర్థించండి లేదా మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోండి.** రోగి, కార్యక్రమ సమాచారాన్ని అభ్యర్థించవచ్చు, పూర్తి MFA కార్యక్రమం అప్లికేషన్ ను మెయిల్ ద్వారా సమర్పించి MFA కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సమాచార అభ్యర్థనలను మరియు దరఖాస్తులను వీరికి మెయిల్ చేయవచ్చు:

Kaiser Permanente MFA Program
PO Box 34584
Seattle, Washington 98124-1584

g. **పూర్తి చేసిన దరఖాస్తును వ్యక్తిగతంగా అందజేయండి.** పూర్తి చేసిన దరఖాస్తులను స్వయంగా ఏదైనా KP సదుపాయం వద్ద చెక్-ఇన్ డెస్క్ లేదా బిజినెస్ కార్యాలయంలో అందజేయవచ్చు.

**V.** **అర్హత ప్రమాణాలు.** MFA అర్హతను నిర్ణయించేందుకు రోగి కుటుంబ సభ్యుల మొత్తం ఆదాయాన్ని పరిగణనలోనికి తీసుకుంటారు. (పాలసీలోని 5.6.1 విభాగాన్ని చూడండి.)

a. మీన్స్-టెస్టింగ్ ప్రమాణాలు: సమాఖ్య పేదరిక మార్గదర్శకాలలో 300% వరకు

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**

**VI. రాయితీ షెడ్యూలు.** Medical Financial Assistance అర్హత పొందిన ఒక రోగికి KP విధించే మొత్తాలు, కార్యక్రమం కోసం రోగికి అర్హత కల్పించడానికి ఉపయోగించిన అర్హతా ప్రాతిపదిక రకంపై ఆధారపడి ఉంటాయి.

a. **రోగి, పద్ధతి-ప్రకారం చేసే పరీక్షా ప్రాతిపదికను నెరవేర్చి ఉండటం.** పద్ధతి-ప్రకారం పరీక్షించబడిన ప్రాతిపదికను నెరవేర్చిన ఒక రోగి, రోగి వ్యయము లేదా రోగి బాధ్యులై యున్న సేవలను అందించడానికి విధించిన ఛార్జీల ఒక వంతుపై స్లైడింగ్ స్కేల్ రాయితీని అందుకుంటారు. రాయితీ మొత్తము రోగి యొక్క ఇంటి ఆదాయముచే ఈ క్రింది విధంగా నిర్ధారించబడుతుంది:

| **సమాఖ్య పేదరిక మార్గదర్శకాల శాతములు** | | **ఆర్థిక సహాయపు తగ్గింపు** |
|---|---|---|
| నుండి | వరకు | |
| 0% - 200% | | 100% తగ్గింపు |
| 201% - 250% | | 75% తగ్గింపు |
| 251% - 300% | | 50% తగ్గింపు |

ఒకవేళ పాక్షిక తగ్గింపు (100% కంటే తక్కువ) గనక మంజూరు చేయబడినట్లయితే, మిగిలిన నిల్వ మొత్తాన్ని పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది లేదా వడ్డీ లేని చెల్లింపు ప్రణాళికను ఏర్పాటు చేసుకునే ఐచ్ఛికాన్ని చేర్చవలసి ఉంటుంది.

**VII. సాధారణంగా బిల్లు చేయబడిన మొత్తాలను లెక్కించడానికి ఆధారాలు (AGB).** KFHP/H సంరక్షణ కోసం స్థూల ఛార్జీలను AGB రేటుతో గుణించడం ద్వారా లుక్ బ్యాక్ పద్ధతిని ఉపయోగించి ఏదైనా అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన సంరక్షణ కోసం AGBని నిర్ణయిస్తుంది. AGB రేటు మరియు గణనకు సంబంధించిన సమాచారం KFHP/H MFA వెబ్‌సైట్ www.kp.org/mfa/wa లో అందుబాటులో ఉంటుంది.

Proprietary Information. Kaiser Permanente. All rights reserved.
Publication, duplication, disclosure or use for any purpose not expressly authorized in writing is prohibited.
**Printed copies are for reference only. Please see electronic copy for latest approved version.**